క్లుప్తంగా

వేంకటేశ్వరాలయంలో ధనుర్మాస పూజలు



గొర్లె సీతారాంపురం కల్యాణ వేంకటేశ్వరాలయంలో పూజలు చేస్తున్న అర్చకులు

బొబ్బిలి రూరల్: మండలంలోని పిరిడి, గొర్లెసీతారాంపురం, తదితర గ్రామాలలో శనివారం ధనుర్మాస పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేంకటేశ్వరస్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. గొర్లె సీతారాంపురం కల్యాణ వేంకటేశ్వరాలయంలో ఆలయ నిర్వాహకుడు డాక్టర్ గాడి ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చిట్టి గురువుకు అభినందనలు



నందినిని అభినందిస్తున్న హెచ్ఎం, సిబ్బంది

బొబ్బిలి రూరల్: ఉత్తమ చిట్టిగురువుగా కలెక్టర్ సూర్యకుమారి నుంచి అవార్డు అందుకున్న అలజంగి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఐ.నందినిని పాఠశాల హెచ్ఎం జేబీడీ రాజు, సిబ్బంది శనివారం ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థిగా చదువుకుంటూ వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతూ ఉత్తమ చిట్టిగురువుగా అవార్డు అందుకోవడం అభినందనీయమని హెచ్ఎం రాజు అన్నారు. నందినిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని అక్షరాస్యతా శాతం పెంచేందుకు కృషి చేయాలని కోరారు.

రూ. 2.32 కోట్ల ధాన్యం బిల్లుల జమ



కొట్టక్కి ఆర్‌బీకేలో రికార్డులు పరిశీలిస్తున్న తహసీల్దార్ గణపతిరావు

రామభద్రపురం: మండలంలోని ఇప్పటివరకు 295 మంది రైతులకు రూ.2.32 కోట్ల ధాన్యం బిల్లులు జమయ్యాయని తహసీల్దార్ పి. గణపతిరావు అన్నారు. మండలంలోని కొట్టక్కి ధాన్యం సేకరణ కేంద్రంను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మండలంలోని ఇప్పటివరకు 1455 మంది రైతుల నుంచి 4,063 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించగా.. 295 మందికి రూ.2.32 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. మిగిలిన 1160 మంది రైతులకు రూ. 4.27 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పత్తిగుళ్ల సత్యనాయుడు, బూత్ కన్వీనర్ల మండల చైర్మన్ పత్తిగుళ్ల ఏక్‌నాథ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఘటోత్సవం



ఘటాలను ఊరేగిస్తున్న భక్తులు

బొబ్బిలి రూరల్: మండలంలోని పక్కి పెదపోలమ్మ తల్లి ఘటోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ నెల 9, 10, 11 తేదీలలో అమ్మవారి పండగ నిర్వహించనున్న నేపథ్యంలో అమ్మవారి ఆలయంలో ఘటాలు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

చెత్త సంపద కేంద్రం పరిశీలన



కొఠారిపురంలో సిబ్బందికి సూచనలు చేస్తున్న ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు

రాజాం సిటీ: చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలను వినియోగంలోకి తీసుకువచ్చి కంపోస్టు ఎరువులు తయారు చేయాలని ఈఓపీఆర్డీ వి.శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని కొఠారిపురం గ్రామంలో ఉన్న చెత్త సంపద కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. క్లాప్ మిత్రలు గ్రామంలో సేకరించిన తడి, పొడి చెత్తను వేరుచేసి సంపద కేంద్రానికి తరలించాలని సూచించారు. ఇక్కడ చెత్తను కంపోస్టుగా మార్చి రైతులకు విక్రయించడం ద్వారా పంచాయతీకి అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు.

అధిక లోడు తరలిస్తే చర్యలు

వంగర: ట్రాక్టర్లపై పరిమితికి మించి లోడు తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై బుడుమూరు లోకేశ్వరరావు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ట్రాక్టర్ డ్రైవర్లతో శనివారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ట్రాక్టర్లపై చెరుకును అధికంగా లోడ్ చేసి తరలిస్తుండడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూ చించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

అర్హతే ప్రామాణికంగా పథకాలు



లబ్ధిదారుకు పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే శంబంగి



వంగర: లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తున్న ఎమ్మెల్యే జోగులు, ఎమ్మెల్సీ విక్రాంత్

- నూతన పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే శంబంగి, ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్

బొబ్బిలి రూరల్: అర్హతే ప్రామాణికంగా తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. మండలానికి కొత్తగా 393 పింఛన్లు మంజూరు కాగా శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆయా లబ్ధిదారులకు శనివారం నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అవినీతిరహిత పాలన కోసమే సీఎం జగన్ మోహన్ రెడ్డి వలంటీర్ వ్యవస్థ తీసుకువచ్చారన్నారు. గ్రామాల్లోనే ప్రజలకు సేవలు అందించాలనే లక్ష్యంతో సచివాలయాలు, ఆర్‌బీకేలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పింఛన్లను తొలగిస్తున్నారంటూ టీడీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, వారి మాటలు నమ్మవద్దని కోరారు. చంద్రబాబుకు మతి భ్రమించబట్టే సైకిల్ పోవాలని జనాలతో అనిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉన్నట్లు ఎల్లోమీడియా తప్పుడు కథనాలు ప్రచురిస్తోందని, వారికి ప్రజా సంక్షేమ పట్టదని మండిపడ్డారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తాజాగా 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు ఉచితంగా అందజేశారని చెప్పారు. సమావేశంలో ఎంపీపీ శంబంగి లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు సంకిలి శాంతికుమారి, వైస్ ఎంపీపీ అరసాడ శంకరరావు, వైఎస్సార్‌సీప మండల అధ్యక్షుడు శంబంగి వేణుగోపాలనాయుడు, మండల ప్రత్యేకాధికారి శ్యామ్‌కుమార్, వ్యవసాయశాఖ ఏడీఏ ఎం.శ్యామ్‌సుందర్, తహసీల్దార్ ఎస్.రాజారావు, ఎంపీడీఓ అల్లు భాస్కరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ గృహసారథులు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు

వంగర: అర్హతే ప్రామాణికంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన వైఎస్సార్ పింఛన్ కానుక వారోత్సవాల్లో వారు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. మండలంలో కొత్తగా 162 మందికి పింఛన్లు మంజూరైనట్లు చెప్పారు. పింఛన్ పెంపుతో వృద్ధులు, దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం పెరిగిందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో పింఛన్ కోసం జన్మభూమి కమిటీల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేదని.. కానీ జగనన్న ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. విద్య, వైద్యం, వ్యవసాయానికి పెద్దపీట వేస్తూ.. రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా దీవించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ, పార్టీ మండల కన్వీనర్ కరణం సుదర్శనరావు, వైస్ ఎంపీపీ కిమిడి ఉమామహేశ్వరరావు, పున్నాన సత్యనారాయణ, పీఏసీఎస్ అధ్యక్షుడు యలకల అన్నంనాయుడు, వంగర సర్పంచ్ కనగల భారతి, పొట్నూరు లక్ష్మణరావు, తహసీల్దార్ డి.ఐజాక్, ఎంపీడీఓ బాసూరు శంకరరావు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



రాజాం: లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ నర్సింహులు

- రాజాం: మండలంలో పెనుబాక పంచాయతీలో కొత్తగా పింఛన్లు మంజూరైన 17 మంది లబ్ధిదారులకు జెడ్పీటీసీ బండి నర్సింహులు శనివారం పింఛన్ డబ్బులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బండి బోడమ్మ, ఎంపీటీసీ బింగి కోటేశ్వరి, మాజీ సర్పంచ్ బింగి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.
- రేగిడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైస్ ఎంపీపీ టంకాల అచ్చెన్నాయుడు అన్నారు. పెద్దశిర్లాం గ్రామంలో కొత్తగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు శనివారం డబ్బులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లెంక రాంబాబు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో గౌరవం..



లబ్ధిదారులతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం రాజన్నదొర

- డిప్యూటీ సీఎం రాజన్నదొర

మెంటాడ: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల ప్రజాప్రతినిధులకు గౌరవం లభిస్తోందని డిప్యూటీ సీఎం, గిరిజన శాఖా మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. మండలంలోని నూతన పంచాయతీ చింతాడవలసలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు డిప్యూటీ సీఎం రాజన్నదొరకు ఘన స్వాగతం పలికారు. అనంతరం రాజన్నదొర, తదితరులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నదీ, లేనిదీ ఆరా తీశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సందేశంతో కూడిన బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, సంక్షేమ పథకాలతో ఆర్థికంగా నిలదొక్కుకున్నట్లు ప్రజలు చెబుతుంటే ఆనందంగా ఉందన్నారు. ప్రజా సమస్యలతో పాటు పాలనపై ప్రజాభిప్రాయం తెలుసుకోవడానికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన అమలవుతుంటే, ఓర్వలేకే ప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయన్నారు. చంద్రబాబు సభల్లో ప్రజలు మృత్యువాత పడుతుంటే దత్తపుత్రుడు పవన్‌కల్యాణ్ కనీసం పరామర్శించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీలు సారిక ఈశ్వరరావు, పొట్టంగి దుర్గ, స్థానిక సర్పంచ్ గేదెల అన్నపూర్ణ, నాయకులు సతీష్, ప్రకాష్, పైడితల్లి, లెంక రత్నాకర్, రెడ్డి రాజప్పలనాయుడు, చొక్కాకు సన్యాసినాయుడు, శిరిపురపు నాగమణి, ఎంపీడీఓ త్రివిక్రమ్, తహసీల్దార్ ఆదిబాబు, ఏపీఓ, ఏపీఎంలతో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే జోగులు, ఎమ్మెల్సీ విక్రాంత్



తహసీల్దార్ కార్యాలయం నూతన భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జోగులు, ఎమ్మెల్సీ విక్రాంత్

వంగర: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. వంగరలో రూ.90 లక్షలతో నిర్మించిన తహసీల్దార్ కార్యాలయం నూతన భవనాన్ని శనివారం వారు పరిశీలించారు. ఏళ్ల తరబడి ఇరుకు గదుల్లో సరైన వసతులు లేక రెవెన్యూ సిబ్బంది ఇబ్బందులు పడ్డారని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక అధునాతన వసతులతో నూతన భవనాన్ని నిర్మించినట్లు చెప్పారు. త్వరలో భవనాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ, పార్టీ మండల కన్వీనర్ కరణం సుదర్శనరావు, వైస్ ఎంపీపీ కిమిడి ఉమామహేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు యలకల అన్నంనాయుడు, తహసీల్దార్ డి.ఐజాక్, ఎంపీడీఓ బాసూరు శంకరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రైతుల సమక్షంలో సరిహద్దుల గుర్తింపు



మాట్లాడుతున్న తహసీల్దార్ దోల రాజేశ్వరరావు

తెర్లాం: జగనన్న శాశ్వత భూహక్కు – భూరక్ష పథకంలో భాగంగా గ్రామాల్లో చేపడుతున్న భూముల రీసర్వేలో రైతుల సమక్షంలో సరిహద్దులను గుర్తించాలని తహసీల్దార్ దోల రాజేశ్వరరావు అన్నారు. మండలంలోని లింగాపురం పంచాయతీ అంట్లవారలో భూముల రీసర్వేలో భాగంగా గ్రౌండ్ ట్రూథింగ్ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, రీసర్వే ఏళ్లనాటి భూ సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. గ్రామాల్లోని ప్రభుత్వ, బంజరు, పోరంబోకు భూములను కూడా ఈ సర్వేలో గుర్తించడం జరుగుతుందని.. సర్వేకు రైతులంతా సహకరించాలని కోరారు. గ్రామసభలో సర్పంచ్ బూరాడ తవిటినాయుడు, మండల సర్వేయర్ వెంకటరమణ, గ్రామ పెద్దలు, వీఆర్‌ఓ, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

పనులు వేగవంతం..

- ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు



పంచాయతీరాజ్ ఏఈఈ రమేష్‌తో మాట్లాడుతున్న ఎంపీపీ చొక్కాపు

రామభద్రపురం: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో గుర్తించిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు అన్నారు. శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ ఏఈఈ జె. రమేష్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, అభివృద్ధి పనులకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఇంతవరకు చేపట్టిన పనులపై ఆరా తీశారు. అనంతరం ఏఈఈ మాట్లాడుతూ, ఇప్పటివరకు 11 సచివాలయాల పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించగా పది సచివాలయాలకు రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయన్నారు. ఒక్కో సచివాలయానికి రూ. 20 లక్షలు చొప్పున కేటాయించి పనులు చేస్తున్నట్లు చెప్పారు.

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం



రేగిడి: మహిళలకు రక్తహీనతపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

రేగిడి: మహిళలు ఆరోగ్య సంరక్షణ పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని రేగిడి పీహెచ్‌సీ వైద్యాధికారి అసిరినాయుడు సూచించారు. శనివారం మండలంలోని లచ్చారాయపురం గ్రామంలో మహిళలకు, కిశోర బాలికలకు ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రక్తహీనతకు గల కారణాలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవడం ద్వారా రక్తహీనత బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. సమావేశంలో ఏపీఎం టి.మంగమ్మ, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

టార్పాలిన్ల పంపిణీ



రైతులకు టార్పాలిన్లు అందిస్తున్న ఏసీ చిరంజీవి

వంగర: మండలంలోని సంగాం ఆర్‌బీకే వద్ద శనివారం రైతులకు టార్పాలిన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెలుగు ఏరియా కోఆర్డినేటర్ అలుగోలు చిరంజీవి మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, యంత్రపరికరాలు, టార్పాలిన్లను రైతుభరోసా కేంద్రాల వద్ద ప్రభుత్వం అందుబాటులో ఉంచిందన్నారు. వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎంలు మీసాల చక్రపాణి, బాసిన గోవిందరావు పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి



డ్వాక్రా సంఘాల మహిళలతో మాట్లాడుతున్న ఏపీఎం

రాజాం: సకాలంలో బ్యాంకు రుణాలు చెల్లించాలని ఎఫ్‌పీఓ ఏపీఎం కె.హేమలత మహిళా సంఘాల సభ్యులకు సూచించారు. మండలంలో పొగిరి, వీఆర్ అగ్రహారం, బొద్దాం, గురవాం తదితర గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులతో శనివారం సమావేశం నిర్వహించారు. స్త్రీనిధి రుణాలు సక్రమ మార్గంలో వినియోగించడం, సకాలంలో బ్యాంకు లింకేజీలు చెల్లించడం, లబ్ధిదారులు బ్యాంకు రుణాలు వినియోగం చేసుకునే విధానం తదితర అంశాలపై మాట్లాడారు.

అత్యాచారాలను అరికట్టాలి..



తెర్లాంలో జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ ఎంపీడీఓ, ఎంఈఓలు

తెర్లాం: మహిళలు, యువతులు, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మండల ఇన్‌చార్జ్ ఎంపీడీఓ డీవీ అప్పారావు, ఎంఈఓ జె.త్రినాథరావు అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఐసీడీఎస్ బాడంగి ప్రాజెక్ట్ సీడీపీఓ కె.రాజ్యలక్ష్మి, తెర్లాం సెక్టార్ సూపర్‌వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో సఖీ గ్రూపుల్లోని కిశోర బాలికలకు, మండల స్థాయి అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఎంపీడీఓ, ఎంఈఓ మాట్లాడుతూ బాలికలు, యువతులు, మహిళల పట్ల జరుగుతున్న అత్యాచారాలను, అఘాయిత్యాలను అరికట్టేందుకు ప్రభుత్వం ఎంతో కట్టుదిట్టమైన చట్టాలను రూపొందించిందన్నారు. దిశ, ఫోక్సో, తదితర చట్టాల వల్ల మహిళలపై జరుగుతున్న నేరాలు తగ్గుముఖం పడుతున్నాయని తెలిపారు. కిశోర బాలికలు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. గర్భిణులు, బాలింతల ఇళ్లకు అంగన్‌వాడీ, ఆరోగ్య కార్యకర్తలు వెళ్లి గృహ సందర్శనలు చేయాలని సూచించారు. సదస్సులో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, సచివాలయ మహిళా పోలీసులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, కిశోర్ బాలికలు పాల్గొన్నారు.

11 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు



మాట్లాడుతున్న పీఏసీఎస్ అధ్యక్షుడు కృష్ణారావు, తదితరులు

రేగిడి: ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాల ద్వారా ప్రణాళికాబద్ధంగా ధాన్యం కొనుగోలు చేస్తుండడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోందని సంకిలి పీఏసీఎస్ అధ్యక్షుడు రాయపురెడ్డి కృష్ణారావు అన్నారు. సంకిలి రైతు భరోసా కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సంకిలి పరిధిలోని సంకిలి, దేవుదల, ఆర్.ఆమదాలవలస, లక్ష్మీపురం, కొమిర, ఖండ్యాం రైతు భరోసా కేంద్రాల ద్వారా 414 మంది రైతుల నుంచి 11,543 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ధాన్యం ఇచ్చిన రైతుల ఖాతాల్లో వారం రోజుల్లోనే రూ.2,35,48,128లు ప్రభుత్వం జమ చేసిందన్నారు. సమావేశంలో ఎంపీటీసీ మజ్జి శ్రీనివాసరావు, అప్పాపురం, లక్ష్మీపురం సర్పంచ్‌లు కరణం శ్రీనివాసరావు, కెంబూరు వెంకటేశ్వరరావు, వీఆర్‌ఓ గోపాలరావు, ఏఏఓ వినీత, రాయపురెడ్డి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు మంచిచెడులపై అవగాహన



మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి జమదగ్ని

రాజాం సిటీ: గ్రామాల్లోని బాలికలకు మంచిచెడులపై అవగాహన కల్పించాలని మండల ప్రత్యేకాధికారి జమదగ్ని అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పీహెచ్‌సీ వైద్యులు, ఏఎన్‌ఎంలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, కార్యకర్తలతో సఖి కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో 9 నుంచి 18 సంవత్సరాలలోపు బాలికలచే సఖి గ్రూపులను ఏర్పాటుచేయాలన్నారు. వారికి అంగన్‌వాడీలు, ఆశ వర్కర్లచే రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేయాలని సూచించారు. సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా కలిగే లాభాలను వివరించడంతో పాటు గుడ్ టచ్, బ్యాడ్‌టచ్‌పై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జల్‌జీవన్ మిషన్ పనుల నాణ్యత పరిశీలన




బూరాడలో జల్‌జీవన్ మిషన్ పనుల నాణ్యతను పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోల్ అధికారులు

రేగిడి: మండలంలోని బూరాడ, ఉనుకూరు గ్రామాల్లో చేపట్టిన జల్‌జీవన్ మిషన్ పనులను క్వాలిటీ కంట్రోల్ డీఈ రమాప్రభాత్, జేఈ చైతన్య శనివారం పరిశీలించారు. బూరాడలో రూ.39 లక్షలు, ఉనుకూరులో రూ.24 లక్షలతో ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేశారు. పైపులైన్ల ఏర్పాటు, కుళాయిలు అమరిక, ట్యాప్‌లలో నాణ్యత, అన్ని ఇళ్లకు సక్రమంగా నీరు వెళ్తోందా లేదా అన్నది పరిశీలించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు బాగున్నాయని అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. వారితోపాటు వైస్ ఎంపీపీ వావిలపల్లి జగన్మోహనరావు, సర్పంచ్‌లు గేదెల వెంకటేశ్వరరావు, వావిలపల్లి శశిభూషణరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జి.శ్రీచరణ్ ఉన్నారు.

చర్చలు సఫలం

బొబ్బిలి: పట్టణంలోని కిరాణా వర్తకులు, కలాసీల మధ్య కూలి రేటు విషయమై శనివారం స్థానిక టీబీఆర్ కన్వెన్షన్‌లో జరిగిన చర్చలు సఫలమయ్యాయి. కొద్ది రోజులుగా కూలి రేటు పెంచాలని కలాసీలు సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. ఎట్టకేలకు సానుకూల వాతావరణంలో చర్చలు చేపట్టగా ఇరువర్గాలకు ఆమోదయోగ్యంగా సమస్యను పరిష్కరించుకున్నామని కిరాణా వర్తక సంఘ అధ్యక్షుడు కింతలి శ్రీనివాసరావు, కలాసీ సంఘ అధ్యక్షుడు బి. అప్పలస్వామి తెలిపారు.

పేదలకు సొంతింటి భాగ్యం




రామభద్రపురం: జగనన్న లేఅవుట్‌లో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ రమామణి, హౌసింగ్ డీఈఈ రత్నాకర్




రేగిడి: ఉంగరాడమెట్ట లేఅవుట్ వద్ద లబ్ధిదారులతో మాట్లాడుతున్న హౌసింగ్ ఏఈ, ఎంపీడీఓ



రాజాం: మారేడుబాకలో హౌసింగ్ డే నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



సంతకవిటి: కాకరాపల్లిలో హౌసింగ్ లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ



తెర్లాం: ఆమిటిలో నిర్వహించిన హౌసింగ్ డేలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

రామభద్రపురం: పేదలకు సొంతింటి భాగ్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీఓ రమామణి, హౌసింగ్ డీఈఈ రత్నాకర్ అన్నారు. హౌసింగ్ డేను పురస్కరించుకుని శనివారం వారు మండల కేంద్రంలోని జగనన్న లేఅవుట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నిర్మాణాలు వేగవంతమయ్యేలా లబ్ధిదారులను చైతన్య పరచాలన్నారు. జగనన్న కాలనీల్లో తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈఈ వై. సత్యారావునాయుడు, ఈఓపీఆర్డీ వెంకటరమణ, విద్యుత్‌శాఖ ఏఈఈ, తదితరులు పాల్గొన్నారు.

- రేగిడి: జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాలు పొందిన లబ్ధిదారులంతా నిర్మాణాలు వేగవంతం చేయాలని హౌసింగ్ ఏఈ సూర్యప్రకాశ్, ఎంపీడీఓ జి.కాశీ విశ్వనాథరావు సూచించారు. మండలంలోని ఉంగరాడమెట్ట వద్ద ఉన్న జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలను శనివారం పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు వెంట వెంటనే బిల్లులు చెల్లిస్తామన్నారు.
- రాజాం: సొంతిళ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి ఆర్థిక సాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వైస్ ఎంపీపీ యాలాల సునీత అన్నారు. మారేడుబాక గ్రామంలో జగనన్న లేఅవుట్‌లో శనివారం హౌసింగ్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. నిర్మాణాలు వేగవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జమదగ్ని, ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ వేణుగోపాలరావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఉన్నారు.
- సంతకవిటి: మండలంలో కాకరాపల్లి గ్రామంలో హౌసింగ్ డే కార్యక్రమాన్ని శనివారం ఎంపీడీఓ ఎస్. రఘునాధాచారి నిర్వహించారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లించనున్నట్లు తెలిపారు. నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు. పంచాయతీ సర్పంచ్ వావిలపల్లి ధనలక్ష్మి, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.
- తెర్లాం: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన చేపట్టాలని గృహనిర్మాణ శాఖ ఏఈ ఎం. వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని ఆమిటిలో హౌసింగ్ డే సందర్భంగా నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించారు. ఇంతవరకు నిర్మాణాలు చేపట్టని లబ్ధిదారులు మరో 15 రోజుల్లో పనులు చేపట్టకపోతే పట్టాలు రద్దు చేస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.
- బొబ్బిలి రూరల్: లబ్ధిదారులంతా ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి,మార్కెటింగ్ శాఖ ఎ.డి శ్యామ్‌కుమార్ సూచించారు. మండలంలో దిబ్బగుడ్డివలసలో నిర్మిస్తున్న ఇళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు.